రత్నగిరిపై ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

ప్రజాశక్తి-అన్నవరం

శ్రీకష్ణ జన్మాష్టమి సందర్భంగా అన్నవరం దేవస్థానంలో బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. రామాలయం ప్రాంగణం వద్ద ఇఒ ఎస్.ఆజాద్, చైర్మన్ రోహిత్ ఆధ్వర్యాన పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం సహకారంతో 108 మంది చిన్నారులకు చిన్ని కృష్ణుని వేషధారణ వేయించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పిఆర్ఒ జగ్గారావు, ఆలయ అధికారి భాగ్యలక్ష్మి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు

చిన్ని కృష్ణుని వేషధారణలో చిన్నారులు

అందని నీరు.. ఎండిన పైరు..

- ఉత్తిపోతలంగా పుష్కర పథకం
- వెంటాడుతున్న వర్షాభావం
- రైతులకు తప్పని కడగండ్లు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో మెట్ట మండలాల్లో సాగు చేసిన పంటల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. పొలాలు నీరు కోసం పొలాలు నోరెళ్లబెడుతున్నాయి. రూ.వేలు ఖర్చు పెట్టి సాగు చేసిన పైర్లు కళ్ళముందే ఎండిపోతుండడంతో రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. ఎన్నడూ లేనంతగా ఈసారి వర్షపాతం నమోదు తక్కువగా ఉండడంతో నష్టపోయే పరిస్థితులు నెలకొన్నాయి.

తునిలో 6,677 ఎకరాల్లో వరి పంట వేయాల్సి ఉండగా కేవలం 1080 ఎకరాల్లో మాత్రమే నాట్లు వేశారు. రౌతులపూడి మండలంలో 5,335 ఎకరాలకుగాను 1,017 ఎకరాల్లో, జగ్గంపేటలో 10,522 ఎకరాలకు 9 వేల ఎకరాలు, శంఖవరంలో 3,647 ఎకరాలకు 2,700 ఎకరాల్లో మాత్రమే నాట్లు పడ్డాయి. సాగు నీరు లేని కారణంగా ఇలా అనేక ప్రాంతాల్లో రైతులు సాగు చేపట్టలేకపోయారు.

పుష్కర ఉత్తపోతల పథకమేనా..

తోట వెంకటాచలం పుష్కర ఎత్తిపోతల పథకం రైతులకు అక్కరకు రాకుండా పోతోంది. వర్షాభావ పరిస్థితులు ఉన్న నేపథ్యంలో ఈ పథకం కింద వచ్చే సాగునీరు రైతులకు ఎంతో మేలు చేసేది. కానీ ఈ ఏడాది పరిస్థితి పూర్తి భిన్నంగా మారిపోయింది. ఒక్క చుక్క కూడా సాగు నీరు రావడం లేదని రైతులు గగ్గోలు పెడుతున్నారు. గోదావరి జలాలను లిఫ్ట్ చేసి మెట్టకు అందించేందుకు అనేక ఆటంకాలు ఏర్పడ్డాయి. ఈ ఎత్తిపోతల పథకం క్రింద 1.85 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. ఈ ప్రాజెక్టు వల్ల సాగునీటితో పాటు 18 మండలాలకు తాగునీరు కూడా అందుతుంది. కాకినాడ జిల్లా పరిధిలో గండేపల్లి మండలం తాళ్లూరు లిఫ్ట్ 1 కింద 26 వేల ఎకరాలు, లిఫ్ట్ 2 పరిధిలో 4,700, పెద్దాపురం లిఫ్ట్ 1, 2 పరిధిలో 24 వేల ఎకరాలు, పెద్దనాపల్లి లిఫ్ట్ పరిధిలో 1,852 ఎకరాలు, ధర్మవరం లిఫ్ట్ పరిధిలో 1080, కొడవలి లిఫ్ట్ పరిధిలో 22 వేల ఎకరాలు ఆయకట్టు సాగవుతోంది.

తోట వెంకటాచలం పుష్కర ఎత్తిపోతల పథకం

మరమ్మతుల కారణంగా నిరుపయోగంగా ఉన్న పైపులు

పని చేయని మోటార్లు

ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు రాకపోవడంతో ఇటీవల రైతులు ఆందోళన చేపట్టారు. పుష్కర ఎత్తిపోతల పథకం వద్దకు వెళ్లి అధికారులను నిలదీశారు. ప్రతి సంవత్సరం జూన్ మొదటి వారంలో సాగునీటిని విడుదల చేయాల్సి ఉంది. సెప్టెంబర్ మొదటివారం దాటుతున్న చుక్కా నీరు కూడా విడుదల చేయకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నీటిని లిఫ్ట్ చేసే మోటార్లు అన్ని పూర్తిగా మరమ్మతులకు గురయ్యాయి. విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర పరికరాలు పని చేయడం లేదు. వాస్తవానికి వీటిని ఖరీఫ్ సీజన్‌కు ముందే బాగు చేయాల్సి ఉన్నా నిర్వహణ ఖర్చులు లేకపోవడంతో అధికారులు చేతులెత్తేసిన పరిస్థితి నెలకొంది. రూ.28 లక్షలు నిర్వహణ ఖర్చులు అవుతుందని అధికారులు అంచనా వేసినప్పటికీ ప్రభుత్వం డబ్బులు ఇవ్వడం లేదు. మరోవైపు వాటర్ ఎక్కువగా ఫ్లో అవుతుండడం వల్ల తరచూ పైపులైన్లు పగిలిపోతున్నాయి. ప్రభుత్వం కాలువల ఆధునీకరణ ఊసే ఎత్తడం లేదు. ఇలా అనేక సమస్యలు నడుమ సాగునీరు అందక పొలాలన్నీ ఎండిపోతున్నాయి.

జగ్గంపేట మండలం మన్యవారిపాలెంలో ఎండుతున్న పొలాలు

పొలాలు ఎండిపోతున్నా పట్టడం లేదు

సాగునీరు లభ్యం కానీ పరిస్థితుల్లో మా పొలాలన్నీ ఎండిపోతున్నాయి. పుష్కర ఎత్తిపోతల పథకం పని చేయకపోవడంతో పంటలను పూర్తిగా నష్టపోయే అవకాశం ఉంది. అధికారులు ఇప్పటికైనా మోటార్ల మరమ్మత్తులకు చర్యలు తీసుకొని సాగునీటిని విడుదల చేయాలి.

- పి.కృష్ణ, మన్యవారిపాలెం, జగ్గంపేట మండలం


గడపగడపకూ మన ప్రభుత్వంలో మంత్రి రాజా

ప్రజా సంక్షేమమే లక్ష్యం : మంత్రి రాజా

ప్రజాశక్తి-కోటనందూరు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. బుధవారం వైసిపి మండల కన్వీనర్ చింతకాయల చినబాబు ఆధ్వర్యంలో అల్లిపూడి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. చంద్రబాబు, యనమల రామకృష్ణుడు మాటలను ప్రజలు నమ్మవద్దని, జగన్ పరిపాలనలో రాజకీయ పార్టీలకు, సామాజిక వర్గాల కతీతంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ దేనన్నారు. రాష్ట్రంలో నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసి నాణ్యమైన గుణాత్మకమైన విద్యను అందిస్తున్నట్టు గుర్తు చేశారు. ప్రజా సమస్యలను వింటూ వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశాలిస్తూ ముందుకు సాగారు. గ్రామ సచివాలయ సిబ్బంది వాలంటీరు గృహ సారథుల పనితీరుపై ప్రజలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం నూతనంగా మంజూరైన పెన్షన్లను మంత్రి రాజా బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లగుడు శ్రీనివాస్, గొర్ల రామచంద్రరావు, గర్సింగు దొరబాబు, చింతకాయల చిట్టిబాబు, ఎంపిటిసి సభ్యులు నమ్మాది నాగమణి, లంక ప్రసాద్, సుర్ల రాజు, కుంచె అచ్చిరాజు, జిగటాల వీరబాబు, తరిపే నూకాలమ్మ పాల్గొన్నారు.

డిఎం హెచ్‌ఒకు పలువురి అభినందన

ప్రజాశక్తి-కాకినాడ

నూతన జిల్లా వైద్యరోగ్యాధికారి డాక్టర్ జె.నరసింహ నాయక్‌ను యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకత్వం బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలిపింది. ఈ సందర్భంగా డి ఎం అండ్ హెచ్ఒ నాయక్‌కు గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు తమ సమస్యలను వారి దృష్టికి తీసుకుని వెళ్లారు. దీనిపై వారు సానుకూలంగా స్పందించి సాధ్యమైంత త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు డి.ఎ.రతన్‌రాజ్, ప్రధాన కార్యదర్శి చీకట్ల శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ రాధాకృష్ణ, ఇబ్రహీం, గ్రామ, వార్డు సచివాలయం ఉద్యోగుల రాష్ట్ర కార్య దర్శి ప్రభారాణి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నీరజ, నాగ వరలక్ష్మి పాల్గొన్నారు.

డిఎంహెచ్‌ఒను కలిసిన నాయకులు

శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న అధికారులు

పరిపాలన అంశాలపై కార్యదర్శులకు శిక్షణ

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

గ్రామస్థాయిలో ప్రజలకు సరైన పరిపాలన అందించేది కేవలం సెక్రెటరీ మాత్రమేనని, సకాలంలో మంచి పరిపాలన అందించే విధంగా పని చేయాలని రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ జె.మురళి పేర్కొన్నారు. బుధవారం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల పరిధిలో ఉన్న గ్రామాల్లో పని చేస్తున్న గ్రూప్ వన్ నుంచి గ్రూప్ 5 సెక్రటరీలకు పరిపాలన విధానంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ సిఇఒ రమణారెడ్డి అధ్యక్షత వహించగా, మురళి, సామర్లకోట శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ వేణుగోపాల్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. విధి నిర్వహణలో సర్వేలో లోపాలను, గృహ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడంలో, నిధులు ఖర్చు చేయడంలో ఎప్పటికప్పుడు సరి చూసుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. గ్రామాల్లో ప్రజలు మొదటిగా సెక్రటరీల వద్దకు తమ సమస్యలను చెప్పుకునేందుకు వస్తారనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఆరు రోజులు శిక్షణ తరగతులు నేర్చుకున్న ప్రతి విషయం మీకు ఎంతగానో ఉపయోగపడుతున్నందన్నారు. ఈ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఒ జార్జివిక్టర్, డిఎల్‌పిఒలు, సెక్రటరీలు పాల్గొన్నారు.

ధ్యానంపై శిక్షణ తరగతులు

ప్రజాశక్తి - తాళ్లరేవు

జార్జిపేట వై.జంక్షన్ ప్రాంతంలోని మాతాజీ ఆశ్రమంలో బుధవారం ధ్యానంపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పుల్లేటికుర్రుకు చెందిన కె.రాధాకృష్ణ, కమలమ్మ దంపతులు, కాకినాడ మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్మన్ ఉంగరాల వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. శ్వాస మీద ధ్యాస ఉంచి ధ్యానం చేయడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయన్నారు. ధ్యానం చేయడం ద్వారా జ్ఞాన సిద్ధితోపాటు మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ నియమిత ఆరోగ్య సూత్రాలను పాటించాలని కోరారు. ఈ సందర్భంగా యోగ ప్రాముఖ్యతను, యోగ చేయు విధానాన్ని ప్రముఖ యోగా గురువు అన్యం రామకృష్ణారావు వివరించారు. ఈ సందర్భంగా మాతాజీ ఆధ్వర్యంలో అన్నదానం చేసారు.

కార్టూన్'నిజం'

ఇప్పుడే ఆ పార్టీ వాళ్లకి అనుకూలంగా ఇచ్చాం... రెండు వారాలు పోయాక రండి మీ పార్టీకి అనుకూలంగా రిపోర్టు ఇస్తాం..!!

విద్యుత్‌కు ఆధార్ అనుసంధానం చేయాలి

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

విద్యుత్ వినియోగదారులు వారి విద్యుత్ కనెక్షన్లకు సంబంధించి సర్వీస్ నెంబర్‌తో ఆధార్ నెంబరను అనుసంధానం చేసుకోవాలని సామర్లకోట ట్రాన్స్ ఎఇ పి.రమేష్ కుమార్ తెలిపారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఎపి ఇపిడిసిఎల్ ఆంధ్రప్రదేశ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశానుసారం విద్యుత్ కనెక్షన్లు, సేవలు పొందే వినియోగదారులు వారి ఆధార్ వివరాలను సర్వీస్ నెంబర్‌తో పాటు ఆన్‌లైన్‌లో అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందన్నారు. దానికిగాను తమ శాఖ సిబ్బంది ఇంటింటికీ వచ్చి వివరాలు సేకరిస్తున్నందున మీ కరెంటు బిల్లులతోపాటు ఆధార్ నెంబర్లను సిబ్బందికి అందించి సహకరించాలని తెలిపారు. రానున్న రోజుల్లో ఆధార్ అనుసంధానం లేని విద్యుత్ కనెక్షన్లు బినామీ కనెక్షన్లుగా గుర్తించి వాటిని రద్దు పరిచే అవకాశాలు ఉన్నందున విద్యుత్ వినియోగదారులంతా ఈ విషయంలో తమ సిబ్బందికి సహకరించాలని ఎఇ రమేష్ కుమార్ తెలిపారు.

నేడు కాకినాడలో కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర

ప్రజాశక్తి-కాకినాడ

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారత్ జోడోయాత్ర చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా గురువారం కాకినాడలో నగరంలో పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పిసిసి సభ్యుడు ఆకుల వెంకటరమణ తెలిపారు. బుధవారం ఆయన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆకుల మాట్లాడుతూ తమ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ జోడోయాత్ర చేపట్టి సెప్టెంబర్ 7 గురువారం నాటికి ఏడాది పూర్తయిందన్నారు. ఆయన పాదయాత్ర దేశంలో వివిధ రాష్ట్రాల్లో సుమారు 722 జిల్లాల్లో ఈ యాత్ర విజయవంతంగా నిర్వహించారని చెప్పారు. ఏడాది పూర్తయిన సందర్భంగా గురువారం సాయంత్రం కాకినాడ భానుగుడి సెంటర్ నుండి మెయిన్ రోడ్, జగన్నాథపురం బ్రిడ్జి, మున్సబ్ జంక్షన్ వరకు నగరంలో పాదయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. దీనికి కేంద్ర మాజీ మంత్రి ఎంఎం పళ్లంరాజు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని చెప్పారు. ఈ యాత్రలో నాయకులు, కార్యకర్తలు ఇతర కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని ఆకుల వెంకటరమణ పిలుపునిచ్చారు.

అన్నదానాన్ని ప్రారంభిస్తున్న జనసేన ఇన్‌ఛార్జి బాబు

వికె.రాయపురంలో అన్నదానం

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

వికె.రాయపురంలో శ్రీకృష్ణుని ఆలయంలో నిర్వహించిన పూజల్లో జనసేన పార్టీ పెద్దాపురం నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మల రామస్వామి పాల్గొన్నారు ఈ సందర్భంగా తొలుత ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు పాల్గొని శ్రీకష్ణుని వేషధారణలో అలరించిన చిన్నారులను అభినందించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. 5 వేల మంది ప్రజలు అన్నదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నాయకులు జనసేన పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-పెదపూడి

పెదపూడి గ్రామంలో గురువారం ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి పలు అభివద్ధి పనులు ప్రారంభించనున్నారని ఎంపిడిఒ పి.విజయభాస్కర్ తెలిపారు. ఆయన పెదపూడిలో బుధవారం మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆవరణంలో నిర్మించిన షెడ్, ఎస్‌సి పేటలో నిర్మించిన డ్రెయిన్లు, జనార్ధన స్వామి ఆలయ గోడ నిర్మాణ పనులను ఎంఎల్ఎ ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి ఈ వివిధ ప్రజాప్రతినిధులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

దళితుల నివాసాల కూల్చివేతకు సర్వే

సర్పవరం గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

దళితుల నివాసాల కూల్చివేతకు కోర్టు ఆదేశానుసారం సర్వే నిర్వహించడంతో స్థానిక సర్పవరంలో బుధవారం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. గ్రామంలో 2016లో దళితపేటలో రోడ్ల వెడల్పు నిమిత్తం నాలుగు ఇళ్ల తొలగించాలని పుల్లా సత్తిబాబు అనే వ్యక్తి కోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో కోర్టు ఇచ్చిన ఆదేశాలను అనుసరించి సర్వే నిర్వహించడం కోసం పంచాయతీ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది సంబంధిత స్థలానికి చేరుకొని పరిస్థితులను సమీక్షించి సర్వేను చేపట్టారు. ఈ నేపథ్యంలో సర్పవరం గ్రామంలో దళిత సంఘం నాయకులు అడ్డుకుంటూ దళితపేటలో నాలుగు ఇళ్ళు మాత్రమే తొలగించడం దారుణం అంటూ, తమకు న్యాయం చెయ్యక పోతే పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంటానంటూ పెట్రోల్ బాటిల్‌తో బాధితురాలు హల్‌చల్ చేయడంతో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. సంఘటనా స్థలానికి చేరుకొన్న రూరల్ తహశీల్దారు మాట్లాడుతూ కోర్టు ఆదేశాల మేరకు మాత్రమే సర్వే ని చెప్పారు. ఎవరి ఇళ్లనూ బల వంతంగా తొల గించడం జరగ దని, పూర్తి సర్వే నిర్వ హించి కోర్టుకు తెలి య జే స్తా మ ని చెప్పారు. దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు. ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు పలివెల విజయకుమార్ మాట్లాడుతూ ఒసి సామాజిక వర్గానికి చెందిన ఒక వ్యక్తి దళితుల ఇళ్లను మాత్రమే కూల్చాలని చూస్తున్నారు. ఇదే ప్రాంతంలో చర్చి, దళితులకు సంబంధించిన భూములు ఉండడం వల్లే వారికి భూమి విలువ తగ్గిపోయిందంటూ ఒక సామాజిక వర్గానికి చెందినవారు ఆరోపించడం తగదన్నారు. కుల వివక్ష చూపిస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని రానున్న రోజుల్లో ఈ భూమి విషయంపై సరైన నిర్ణయాలు తీసుకోకపోతే తీవ్ర ఉద్యమం నిర్వహిస్తామని హెచ్చరించారు. జిల్లాలో ఉన్న అన్ని దళిత సంఘాలు ఏకమై మా భూమిని కాపాడుకుంటామని ఆయన తెలిపారు. అనంతరం కోర్టు ఆదేశాల మేరకు మాత్రమే సర్వే నిర్వహిస్తున్నామని నచ్చజెప్పడంతో పూర్తి సర్వే నిర్వహించారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న అధికారులు

పతకాలు అందుకున్న విద్యార్థులు

కరాటే పోటీల్లో విద్యార్థులకు పతకాలు

ప్రజాశక్తి - పెద్దాపురం

తెలంగాణ రాష్ట్రం నారాయణపేట జిల్లాలో ఈ నెల 3న జరిగిన 16 వ నేషనల్ లెవెల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో 8 మంది పెద్దాపురం విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపి పతకాలు సాధించారు. యాసలపు సూర్యారావు భవనంలో కరాటే కోచ్ దుంగల పూజితా సూర్యశ్రీ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న 8 మంది విద్యార్థులు ఈ పోటీల్లో బంగారు, వెండి, కాంస్య పతకాలు సాధించారు. ఎపితో పాటు అనేక రాష్ట్రాల నుంచి విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. అన్ని విభాగాల్లోనూ విశేష ప్రతిభ కనబరిచిన పెద్దాపురం విద్యార్థులు పతకాలను సాధించి అందరి మన్ననలూ పొందారు. ఈ సందర్భంగా కోచ్ దుంగల పూజితా సూర్య శ్రీ మాట్లాడుతూ పోటీల్లో టి.యోగేష్, పి.లోకేష్, యు.కీర్తి, డి.పూర్ణ భాస్కర్ స్వర్ణ పతకాలు సాధించారన్నారు. యు.సాహితి, డి.నిఖిల, డి.చైతన్య కాంస్య పతకాలు సాధించారన్నారు. పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మే నెలలో నిర్వహించిన సమ్మర్ క్యాంప్‌లో విద్యార్థులకు కరాటే శిక్షణ ప్రారంభించి కొనసాగిస్తున్నామన్నారు. విద్యార్థులను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులందరికి ఆమె అభినందనలు తెలిపారు.

ఎల్ఐసి ప్రజాదరణ పొందిన సంస్థ

ప్రజాశక్తి-కోటనందూరు

ఎల్ఐసి ప్రజల ఆదరణను పొందిన సంస్థ అని తుని బ్రాంచ్ మేనేజర్ జి.సత్యనారాయణ అన్నారు. బుధవారం తుని ఎల్ఐసి బ్రాంచ్‌లో ఎల్ఐసి బీమా సంస్థ 67వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. వందల సంఖ్యలో ఎల్ఐసి ఏజెంట్లు ఉద్యోగులు ఎల్ఐసి కార్యాలయము నుంచి ప్రధాన కూడలి పోలీస్ స్టేషన్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. జయహో ఎల్ఐసి బీమా సంస్థ, దేశ ఆర్థిక వ్యవస్థలోనూ కీలకమైన సంస్థ అంటూ నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు.

ఖైదీలకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

సబ్ జైల్ ఖైదీల ఆరోగ్య పరిరక్షణకు వైద్య శిబిరం

ప్రజాశక్తి - పెద్దాపురం

ఉమ్మడి జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక సబ్ జైల్లోని ఖైదీలకు ఆరోగ్య పరిరక్షణపై వైద్య శిబిరం నిర్వహించారు. సబ్ జైల్ సూపరింటెండెంట్ వై.శ్రావణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ శిబిరంలో సబ్ జైలు ఖైదీలు, ఇతర క్లోజ్డ్ సిట్టింగ్స్, జువైనల్ హోమ్స్‌లో ఉన్నవారికి సుఖవ్యాధులు, హెచ్ఐవి, ఎయిడ్స్, క్షయ, హెపటైటిస్ బి, సి వ్యాధులకు సంబంధించి సమగ్ర అవగాహన కల్పించారు. అనంతరం వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఐసిటిసి కౌన్సిలర్ బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ జైళ్లలో ఉన్న వారి ఆరోగ్య పరిరక్షణకు, వారికి మంచి ఆరోగ్యాన్ని అందించాలనే సదుద్దేశంతో ఈ ఐఎస్‌హెచ్‌టిహెచ్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో డిఎస్ఆర్‌సి కౌన్సిలర్ శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్ ఓలేటి శ్రీనుబాబు, ప్రాజెక్టు మేనేజర్ రాజు, ఎఎన్ఎం బి.మంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

పేకాడుతున్న ఐదుగురిపై కేసు

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలోని వెంటాయపాలెం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న 5గురు వ్యక్తులను అదుపులో తీసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ కె.సతీష్ కుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం రాబడిన సమాచారం మేరకు ఎస్‌ఐ తన సిబ్బందితో కలిసి వెంటాయపాలెం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.10,150లను స్వాధీనం పరుచుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఏలేరు కాలువలో వ్యక్తి గల్లంతు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఏలేరు కుడి కాలువలో స్నానానికి దిగి ప్రమాదవశాత్తు ఒక వ్యక్తి గల్లంతయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. కాకినాడ ఇంద్రపాలెంకు చెందిన చిందాడ రాజారాజేశ్వరరావు (45) ఉద్యోగరీత్యా మండలం గొంటువానిపాలెం గ్రామ బంధువుల ఇంటిలో కార్యక్రమానికి బుధవారం వచ్చాడు. తిరిగి వెళ్లే క్రమంలో మరి కొంతమందితో కలిసి ఏలేరు కాలువలో స్నానానికి దిగారు. ఈత రాకపోవడంతో రాజరాజేశ్వరరావు నీటి ప్రవాహంలో గల్లంతయ్యాడు. సమీప బంధువు ఫిర్యాదు మేరకు ఏలేశ్వరం పోలీసులు గజఈతగాళ్లతో గాలించిన ఫలితం లేకపోయింది. చీకటి కావడంతో తిరిగి ఉదయం గాలించనున్నట్లు పోలీసులు తెలిపారు.

రెండు బైకులు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని వడ్డమూరు వద్ద బుధవారం ఎదురెదురుగా బైకులు ఢీ కొట్టిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించాడు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామానికి చెందిన ఎంద్ర శ్రీను(40) మోటార్ బైక్ పై వడ్డమూరు నుంచి పెద్దాపురం వైపు వస్తుండగా ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనదారుడు ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో శ్రీను అక్కడికక్కడే మృతి చెందాడు. ఎదురుగా వచ్చిన బైకుపై ఉన్న యువకుడు గాయపడడంతో అతనిని స్థానికులు 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ఎస్సై వి సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండల పరిధిలోని జాతీయ రహదారి 216 పై తాళ్లరేవు పక్షుల పుంత సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, కోరంగి పోలీసులు తెలిపిన వివరాల...కాకినాడ వెంకట కృష్ణాపురంకు చెందిన ఇద్దరు మహిళలు యానాంలోని ఒక వేడుకకు హాజరై తిరిగి ఆటోలో వస్తుండగా ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఇరువురు మహిళలకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు హుటాహుటిన 108లో కాకినాడ ప్రభుత్వాస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. గాయపడిన వారి వివరాలు తెలియాల్సి ఉంది.

గంజాయి తరలిస్తున్న నలుగురు అరెస్ట్

ప్రజాశక్తి - కోటనందూరు

గంజాయిని అక్రమంగా తరలిస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని 22 కేజీల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను పట్టణ సిఐ ఎం గీతా రామకృష్ణ బుధవారం వెల్లడించారు. గంజాయిని అక్రమంగా తరలిస్తున్నట్లు ముందస్తు సమాచారంతో సీతారామపురం జంక్షన్ వద్ద కాపు కాసినట్లు తెలిపారు. అదే సమయంలో బస్సు దిగి వస్తున్న నలుగురు వ్యక్తులను తనిఖీలు చేయగా మీసాల షణ్ముఖ, జగదం చైతన్య సిద్ధార్థ, జగన్నాథం పెద్దిరెడ్డి కాకినాడ చెందిన యువకులుగా గుర్తించడం జరిగింది. వారితోపాటు, తమిళనాడు రాష్ట్రానికి చెందిన కార్తీని తనిఖీలు చేయగా వారి వద్ద 22 కేజీల గంజాయి ఉన్నట్లుగా గుర్తించి వారిని అరెస్ట్ చేశారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ.1,10,000లు ఉంటుందని అంచనా వేశారు. అక్రమంగా నగదు సంపాదించాలని ఆలోచనతో అల్లూరి సీతారామరాజు జిల్లా మన్యంలోని చింతపల్లిలో కొంతమంది వ్యక్తుల నుంచి ఈ గంజాయిని తక్కువ రేటుకు కొనుగోలు చేయడం జరిగింది. తమిళనాడు రాష్ట్రానికి చెందిన వారికి ఎక్కువ ధరకు అమ్మి డబ్బు సంపాదించాలని ఆశతో గంజాయిని అక్రమ రవాణా సాగిస్తున్నట్లుగా ముద్దాయిలు అంగీకరించినట్లు సిఐ తెలిపారు. ఉభయగోదావరి జిల్లాల్లో పలు గంజాయి కేసులు, క్రిమినల్ కేసుల్లో ముద్దాయిలుగా ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. మాదకద్రవ్యాలు, గంజాయి అక్రమ రవాణాకు ఉక్కు పాదం మోపడం జరుగుతుందని, యువత అక్రమ సంపాదన కొరకు సంఘ విద్రోహక కార్యక్రమాల్లో పాల్గొన వద్దని సిఐ పిలుపునిచ్చారు.

విధులకు ఆటంకం కేసులో జరిమానా

ప్రజాశక్తి - పెదపూడి

విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగి విధులకు ఆటంకం కలిగించిన కేసులో 8 మంది నిందితులు ఒక్కొక్కరికి రూ.2వేలు చొప్పున జరిమానా లేక ఒక నెల జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు వెలువరించిందని పెదపూడి ఎస్‌ఐ పి. వాసు తెలిపారు. ఆయన బుధవారం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెదపూడి గ్రామంలో 2019 అక్టోబర్ 22న కెనాల్ ఆర్ అండ్ బి ఏఈ లోవరాజు రోడ్డుపై ఆక్రమణలో తొలగిస్తూ విధులు నిర్వహిస్తుండగా ఆ విధులను 8 మంది ఆటంకం కలిగించారన్నారు. దీనిపై లోవరాజు పెదపూడి పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్‌ఐ లక్ష్మీకాంతం కేసు నమోదు చేశారు. విచారణ అనంతరం ఎస్‌పి ఎస్.సతీష్ కుమార్ పర్యవేక్షణలో కాకినాడ జిల్లాలో సత్వరితంగా ఉన్నప్పున్న స్పీడు ట్రయల్ కేసుల మానిటరింగ్ వ్యవస్థ ఈ కేసు విచారణ పరిశీలించడమైనది. కాకినాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వి.లీలా శ్యామ్ ఈ మేరకు తీర్పు వెలువరించారు.

కోడిపందేలపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

బండారులంక గ్రామశివారులో కోడి పందాలు ఆడుతున్న 9 మందిని అమలాపురం తాలూకా పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.10,1000, రెండు కోడి పుంజులను స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్‌ఐ పరదేశీ తెలిపారు.

30 నుంచి గ్రామాల్లో వైద్య సేవలు: కలెక్టర్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఈ నెల 30 నుంచి జెఎసి ద్వారా గ్రామాల్లో వైద్య సేవలు అందించనున్నట్లు కలెక్టర్ డా.కె మాధవీలత తెలిపారు. సిఎంఒ కార్యాలయ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య, రాష్ట్ర వైద్య ఆరోగ్య ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎమ్ టి కష్ణ బాబు కలెక్టర్లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 30 నుంచి గ్రామ స్థాయిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకోసం తహశీల్దార్, ఎంపిడిఓలు పూర్తి సమన్వయంతో పనిచేస్తూ విజయవంతం చేయాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు, సమయ మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. సెప్టెంబర్ 6న సమన్వయ శాఖల ద్వారా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చెయ్యాల్సి ఉందన్నారు. సెప్టెంబర్ 15 నుంచి వాలంటీర్ ఇంటింటికీ తిరిగి సమగ్ర ఆరోగ్య వివరాలు తెలుసుకుని, వాటిని నిర్దేశించిన జెఎఎస్ యాప్‌లో పేర్కొన్న విధంగా డేటా సేకరణ చేసి, నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమిషనర్ కె.దినేష్ కుమార్, జెసి ఎన్.తేజ్ భరత్ పాల్గొన్నారు.

పేదలకు అందుబాటులో 'ఆహా' క్యాంటీన్లు

క్యాంటీన్‌ను ప్రారంభించిన దొరబాబు

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

రాష్ట్రంలో పేద ప్రజల ఆకలి తీర్చుడానికి అందుబాటులో ఉండే విధంగా ధరలను ఉంచి ప్రభుత్వం ఆహా క్యాంటీన్లు అందుబాటులోకి తీసుకు వచ్చిందని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, పెద్దాపురం నియోజక వర్గ వైసీపీ ఇంఛార్జి దవులూరి దొరబాబు అన్నారు. సామర్లకోట పట్టణంలోని గాంధిబొమ్మ సెంటర్లో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో మెప్మా శాఖ నడిపించే 'ఆహా క్యాంటీన్'ను బుధవారం హౌసింగ్ చైర్మన్ దొరబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య, పేద ప్రజలు ఆహారం కోసం ఏమాత్రం ఇబ్బంది పడకుండా ఉండేందుకు అతి తక్కువ ధరలతో ఆహార పదార్ధాలు అందిస్తున్నట్లు చెప్పారు. అల్పాహారంగా 4 ఇడ్లీ, 4 గారె, 4 బజ్జీ రూ.20లకు, ఒక దోసె, ఒక మినపట్టు రూ.10కి, ఒక టీ రూ.5-10కు, ఒక కాఫీ రూ.12కు, ఒక హార్లిక్స్, ఒక బూస్ట్, పాలు రూ.10కి అందిస్తున్నట్లు చెప్పారు. ఒక ప్లేట్ సాధారణ ఆహారం రూ.40లు, లెమన్ రైస్, పుదీనా రైస్, జీరా రైస్ రూ.30లు, విజిటిబుల్ బిర్యానీ రూ.40లు, పెరుగన్నం రూ.25 లకు ఈ ఆహా క్యాంటీన్ల ద్వారా అందిస్తున్నట్లు చెప్పారు. ఈ సేవలను పట్టణ ప్రజలు వినియోగించు కావాలన్నారు. కాగా ఈ సందర్భంగా హౌసింగ్ చైర్మన్ దొరబాబు రిబ్బను కత్తిరించి, భోజనం కొనుగోలు చేసి క్యాంటీన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి, వైస్ చైర్మన్ ఊబా జాన్ మోసెస్, మున్సిపల్ కమిషనర్ జె.రామారావు, వైసిపి రాష్ట్ర నాయకులు ఆవాల లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు పాగా సురేష్ కుమార్, పిట్టా సత్యనారాయణ, సెపెనీ సురేష్, నాయకులు చిట్టిమాని శ్రీనివాసరావు, గంగిరెడ్డి కృష్ణమూర్తి, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ సుజాత, మహేశ్వరి స్వయం సహాయక సంఘం నిర్వాహకురాలు, మెప్మ సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి హయాంలో మహిళాభ్యున్నతి

కరపత్రాలు పంపిణీ చేస్తున్న మహిళలు

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్, కిర్లంపూడి

మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వం పార్టీదే అని మహాశక్తి కమిటీ వైస్ చైర్మన్ పాలూరి బోస్ బాబు అన్నారు. కిర్లంపూడి మండలం ముక్కొల్లు గ్రామంలో బస్వా వీరబాబు ఆధ్వర్యంలో మహాశక్తి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బోస్ బాబు మాట్లాడుతూ ఈ రాష్ట్ర భవిష్యత్తుకు బంగారు బాట వేస్తూ బాబు ష్యూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ సంక్షేమ పథకాలతోనే పేదలకు, మహిళలకు న్యాయం జరుగుతుందన్నారు. మహిళలకు డ్వాక్రా గ్రూపులను ఏర్పాటు చేసి ఆర్థిక పరిపుష్టి సాధించిన నాయకుడు చంద్రబాబు అన్నారు. చట్ట సభల్లో రిజర్వేషన్లు ఇచ్చి వారిని సగర్వంగా తిరిగేలా చేసిన నాయకుడు చంద్రబాబు అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో మహిళలపై ఎటువంటి అఘాయిత్యాలు జరిగకుండా వారికి పూర్తి రక్షణ ఇచ్చి, రౌడీలు, మహిళల వైపు కన్నెత్తకుండా చేసిన నాయకులు చంద్రబాబు మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతుల రాంబాబు, గోడె బాల సూరిశెట్టి వెంకట శివ, కంటా శ్రీను, బీశెట్టి సూరిబాబు, గుడాల చిట్టిబాబు, ఇంటి తమ్మాజీ, నకిరెడ్డి సూర్యవతి, గుమ్మల్ల అనంతలక్ష్మి, ఉన్నారు.

సాయం అందిస్తున్న ఆదిరెడ్డి వాసు

పేద విద్యార్థినికి ఆదిరెడ్డి ఆర్థిక సహాయం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

కళాశాల ఫీజు చెల్లించేందుకు ఇబ్బంది పడుతున్న ఒక పేద విద్యార్థినికి టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆర్థిక సహాయం అందించారు. ఓపెన్ ఇంటర్ చదువుతున్న ఎస్ మధు సారికకు టీడీపీ నగర అధ్యక్షుడు రెడ్డి మణేశ్వరరావుతో కలిసి భవాని చారిటబుల్ ట్రస్ట్ తరపున బుధవారం ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ చదువుకునే పేద విద్యార్థులకు తమ ట్రస్ట్ ద్వారా సహకారం అందించడం చాలా ఆనందంగా ఉందన్నారు. తమ భవాని ట్రస్ట్ ద్వారా ఇప్పటికే వేల మంది పేద విద్యార్థులకు సహకారం అందించామని, భవిష్యత్తులో కూడా ఇదే విధంగా పేద విద్యార్థులను ఆదుకుంటామన్నారు.

ఎల్ఐసిని బలోపేతం చేయండి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

బీమా వారోత్సవాల్లో భాగంగా ఎల్ఐసి ఉద్యోగులు వాక్ ఫర్ ఎల్ఐసి అనే వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎల్ఐసి డివిజనల్ కార్యాలయం వద్ద సీనియర్ డివిజనల్ మేనేజర్ భూపతి ప్రసాదరావు లాంఛనంగా జండా ఊపి ఈ వాక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా ఎల్ఐసి వారోత్సవాలను పురస్కరించుకుని, ఆరోగ్యం పట్ల అవగాహన, ఎల్ఐసి పథకాల పట్ల ప్రజలకు వివరించేందుకు, జీవిత బీమా పాలసీలను ప్రజలకు మరింత చెరువు చేసేందుకు, నగర వీధుల్లో ప్రచారం, కరపత్రాలు పంపిణీ చేసామన్నారు. ఎల్ఐసిని ప్రజలకు మరింత చేరువ చేయడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందనిఅభిప్రాయపడ్డారు. దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభంగా నిలిచిన ఎల్ఐసిని మరింత బలోపేతం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి మేనేజర్లు, వెంకట కళ్యాణ్, శ్రీనివాస్, బిఎస్ఎన్ మూర్తి, కష్ణ, సుందర్ రావు, సూర్య నారాయణ, ఉద్యోగుల సంఘం నాయకులు సతీష్, గన్నెయ్య, కోదండరామ్, గుబ్బల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

7న కాంగ్రెస్ ఆధ్వర్యాన పాదయాత్ర

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జిల్లా కాంగ్రెస్ అధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు కోటగుమ్మం నుంచి శ్యామల సెంటర్ వరకు పాదయాత్ర చేపడుతున్నట్లు డిసిసి అధ్యక్షుడు సోడదాసి మార్టిన్ లూథర్ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని భారతదేశం ఐక్యతగా ఉండాలని, మతోన్మాదుల నుంచి దేశాన్ని రక్షించాలన్నా లక్ష్యంతో తమ పార్టీ అగ్రనేత రాహల్ గాంధీ కన్యాకుమారి నుంచి సుమారు 4081 కిమీ మేర సుమారు 136 రోజులు పాదయాత్ర చేసి ఈనెల 7వ తేదీకి ఏడాది పూర్తి అవుతున్న సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పాదయాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్రలో రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ పాల్గొంటారని తెలిపారు. కావున ఈ పాదయాత్రలోకాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంత చేయాలని కోరారు. ఈ సమావేశంలో బోడా వెంకట్, నల్లబాటి శ్యామ్, డాక్టర్ వై. శ్రీనివాస్ పాల్గొన్నారు.

యానాం వార్తలు

యానాంలో పర్యటించిన ఎంపి మోపిదేవి

వెంకటరమణను సత్కరిస్తున్న ఎంఎల్ఎ

ప్రజాశక్తి - యానాం

రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణ బుధవారం యానాంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించి కష్ణుని ఫోటో బహుకరించారు. అనంతరం ఇరువురు కలిసి పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో యానాం బిజెపి అధ్యక్షుడు కనకాల రాజు, నాయకులు పండు సిద్ధార్థ కుమార్, రెడ్డి సుబ్రమణ్యం, కవల వెంకటేష్, నక్కిరెడ్డి ప్రకాష్, ఆకుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న నవోదయ విద్యార్థినులు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి - యానాం

పర్యవరణాన్ని పరిరక్షించుకుంటూ, కాలుష్యాన్ని తగ్గించేందుకు కషి చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ టివిఎస్ ప్రకాశరావు అన్నారు. స్థానిక మెట్టకూరు నవోదయ విద్యాలయంలో స్వచ్ఛత పక్వాడ కార్యక్రమంలో భాగంగా బుధవారం 'విద్యాలయ పరిసరాలు పచ్చదనం" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాలయ పరిసరాలు ఎల్లప్పుడు పరిశుభ్రంగా, పచ్చగా ఉంచాలని కోరుతూ సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్‌ను నిర్మూలించే దిశగా విద్యార్థులు అడుగులు వేయాలని సూచించారు..నీటిని వధా చేయకుండా సంరక్షిస్తూ ప్రతి విద్యార్థి ప్రతిరోజు కనీసం ఒక లీటరు నీటిని పొదుపు చేయాలని కోరారు. ఈ సందర్భంగా నీటి సంరక్షణ,పరిసరాల పరిశుభ్రతపై పిల్లలు తయారు చేసిన నినాదాలు చెబుతూ ప్రదర్శించారు. అనంతరం విద్యార్థుల చేత మొక్కలు నాటించారు. ఆయుష్ వెల్నెస్ హాస్పిటల్ న్యూట్రీషియన్ డాక్టర్ గ్లోరీ కుమారి పిల్లలకు పౌష్టికాహారం యొక్క ఆవశ్యకతను వివరించారు. అనంతరం సిబ్బంది విద్యార్థులు అరిటాకులో భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థుల కెప్టెన్ పాపారావు, విద్యాలయ వైస్ ప్రిన్సిపల్ బేగం, సీనియర్ అధ్యాపకులు సాంబశివరావు పాల్గొన్నారు.

9న కాపు ఉద్యోగుల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - యానాం

యానాం కాపు ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల సంస్థ ఏడవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 9న సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు సంస్థ ప్రధాన కార్యదర్శి తోట వినోద్ కుమార్ తెలిపారు. స్థానిక గాజుల వారి వీధి శ్రీ పార్వతీశ్వరమ్మ ఫంక్షన్ హాల్ లో సాయంత్రం 6:30 నుంచి సమావేశం ప్రారంభమవుతుందన్నారు. సంస్థ విధి విధానాలు, నూతన కార్యవర్గం, జమ ఖర్చులు, ఉద్యోగులకు సన్మానం తదితర అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, ది యానాం తెలగా కాపు అభ్యుదయ సంఘం అధ్యక్షులు కాటంశెట్టి రామ్మూర్తి పాల్గొనున్నారు. కార్యక్రమానికి అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

గురువులను పూజించాల్సిన అవసరం ఉంది

చార్లెస్ దంపతులను సన్మానిస్తున్న లయన్స్ నాయకులు

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

గురువులను పూజించాల్సిన అవసరం నేటి తరం వారికి ఉందని లయన్స్ క్లబ్ జిల్లా మొదటి వైస్ గవర్నర్ ఈదల ఈశ్వర కుమార్ తదితరులు అన్నారు. గురుపూజా దినోత్సవం సందర్భంగా మంగళవారం రాత్రి సామర్లకోట శ్రీ భీమేశ్వర లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులకు ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు కానుబోయిన విజయకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథి జిల్లా మొదటి వైస్ గవర్నర్ ఈశ్వర్ కుమార్ మాట్లాడుతూ చిన్నతనం నుంచి విద్యాబుద్ధులు నేర్పడం ద్వారా ఉపాధ్యాయులే మానవుని జీవితానికి దిశా నిర్దేశం చేశారన్నారు. వారి నేర్పిన విద్యాసంపదతో నేడు సమాజంలో అనేకమంది విజ్ఞానవంతులు, పారిశ్రామికవేత్తలు, వైద్యులు తయారయ్యారన్నారు. వెల కట్టలేని విద్యకు ఉపాధ్యాయులను గౌరవించడమే వారికి మనమిచ్చే గురుదక్షిణ అవుతుందని, దానిని ప్రతి విద్యార్థి అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లబ్ రీజనల్ చైర్ పర్సన్ చిత్తులూరి శ్రీదేవి, నాయకులు గణేష్ ప్రసాద్, కార్యదర్శి ఎస్ఆర్‌వైవిఆర్ఎల్.ప్రసాద్, కోశాధికారి బడుగు సీతారామరాజు (బాబి), క్లబ్ జిల్లా చైర్మన్ చిత్తూరు వీర్రాజు (రాజా), రాయవరం మండల ఎంఇఓ ప్రత్తి రామలక్ష్మణమూర్తి, తదితరులు ప్రసంగించారు. అనంతరం ఉద్యోగ విరమణ చేసిన పిఠాపురం మండలం మల్లాం జెడ్‌పి ఉన్నత పాఠశాల హెచ్ఎం నేదునూరి మురళీకృష్ణ, సామర్లకోటకు చెందిన సిబిఎం ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బడే జాన్ సుధాకర్ చార్లెస్ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ నాయకులు సెపేని సురేష్, గిడుతూరి శ్రీనివాసరావు, కర్రి ఆదినారాయణ రెడ్డి, సింగవరపు సత్యనారాయణ పలువురు లైన్స్ మహిళా విభాగ నాయకులు పాల్గొన్నారు.

క్రీడాకారులతో ఉపాధ్యాయులు

రోప్ స్కిప్పింగ్ క్రీడల ప్రదర్శన

ప్రజాశక్తి - తాళ్లరేవు

ప్రాచీన క్రీడల్లో ప్రత్యేకత గల మాల్కం క్రీడ, రోప్ స్కిప్పింగ్ క్రీడలను బొడ్డు చిన వెంకటాయపాలెం హైస్కూల్లో బుధవారం ప్రదర్శించారు. హైస్కూల్ హెచ్ఎం సాయిప్రసాద్ ఆధ్వర్యంలో స్కిప్పింగ్, మాల్కం క్రీడల జిల్లా సెక్రెటరీ గంటా విక్టర్ బాబు శిక్షణ ఇచ్చిన తుని విద్యార్థులు చేసిన రోప్ మాల్కం, రోప్ స్కిప్పింగ్ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ క్రీడలకు జాతీయస్థాయిలో మంచి గుర్తింపు రానుందని విక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జాతీయస్థాయి క్రీడాకారులు యామినీ దేవి, నాగదేవి, ఊర్మిక ప్రదర్శించిన విన్యాసాలు అబ్బురపరిచాయి. ఈ సందర్భంగా విక్టర్ దంపతులను హెచ్ఎం సాయిప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు చంద్రావతి ఘనంగా సత్కరించారు.

షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మహారాణి కళాశాల పూర్వ విద్యార్థులు రూ.కోటీ 20 లక్షలతో నిర్మించిన మహారాణి కళాశాల షాపింగ్ కాంప్లెక్స్‌ను బుధవారం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప ప్రారంభించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.వీరయ్య చౌదరి అధ్యక్షతన జరిగిన సభలో ఎంఎల్ఎ చినరాజప్ప మాట్లాడుతూ తాము చదువుకున్న కళాశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించేందుకు పూర్వ విద్యార్థులు కృషి చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బొడ్డు తులసి మంగతాయారు, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, వైస్ చైర్మన్ కనకాల మహాలక్ష్మి, పూర్వ విద్యార్థుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పసల పద్మరాఘవరావు, ప్రముఖ పారిశ్రామికవేత్త మట్టే సత్య ప్రసాద్, డాక్టర్ అనంత పద్మనాభం, ముప్పన వీర్రాజు, జెట్టి రాజబ్బాయి, బిక్కిన రామారావు, మున్సిపల్ కౌన్సిలర్లు విజ్జపు రాజశేఖర్, తాటికొండ వెంకటలక్ష్మి, విశ్రాంత అధ్యాపకులు ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

H.M.O.P. No. 55/2023

Between:

పచ్చిగోళ్ళ N.V.S.రామకృష్ణ ...పిటీషనర్

మరియు

పచ్చిగోళ్ళ సింధు ...రెస్పాండెంటు

రెస్పాండెంటు :

పచ్చిగోళ్ళ సింధు, W/o. N.V.S. రామకృష్ణ, డో.నెం. 2-96/A, జగపతినగరం, కిర్లంపూడి మండలం, కాకినాడ జిల్లా.

కోర్టువారి ఆర్డరుపై తెలియచేయునది ఏమనగా, పై నెంబరు పిటీషనులో మీ హాజరు నిమిత్తమై నోటీసులు పంపుతుండగా మీరు అందుకోకుండా ఉన్నందున, యిందుమూలంగా తెలియచేయునదేమనగా పై నెంబరు వ్యాజ్యము వాయిదా **ది. 25-09-2023న** ఉన్నందున, సదరు తేదీన పై కోర్టువారి ఎదుట **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయంగా కానీ, అడ్వకేట్ గారి ద్వారా గానీ హాజరు కానీ ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని గ్రహించగలరు.

కొత్త మాణిక్యాలరావు
న్యాయవాది
పిఠాపురం. అన్నపూర్ణ థియేటర్ వెనుక,
ది.06-9-2023 కుంతి మాధవనగర్, పిఠాపురం

ఆన్‌లైన్లో డబ్బులు కాజేశారు..

ప్రజాశక్తి - మండపేట

సిఎం కార్యాలయం నుంచి మాట్లాడుతున్నామని చెప్పి ఓ అపరిచిత వ్యక్తి స్థానిక విజయలక్ష్మి నగర్‌కు చెందిన పలివెల శిరీషకు ఫోన్ చేసి ఆన్ లైన్‌లో డబ్బులు కాజేసిన సంఘటన మంగళవారం జరిగింది. శిరీషకు అపరిచిత వ్యక్తి తాను సిఎం కార్యాలయం నుంచి మాట్లాడుతున్నానని మీ క్లస్టర్‌లో అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన పెండింగులో ఏమైనా ఉన్నాయా..? అని అడిగాడు. ముగ్గురికి ఉన్నాయని ఆమె చెప్పగా కాన్ఫరెన్స్‌లో వాళ్ళకి ఫోన్‌లు కలపాలని సూచించాడు. కాన్ఫరెన్స్‌లో వాలంటీర్ కూడా మాట్లాడేలా చేసి తనపై నమ్మకం పెంచుకున్నాడు. ఆ తరువాత ఏదో వెరిఫై చేస్తున్నట్లు నటించి నేరుగా బాధితులకు ఫోన్ చేసి మీకు ఒక లింక్ పంపుతున్నాను అది క్లిక్ చేయమని చెప్పి వారి అకౌంట్లలో ఉన్న మొత్తం సొమ్మును కాజేశాడు. ముగ్గురికి ఫోన్ చేసి రూ.15,498 రూపాయలు కాజేశాడు. బాధితులు పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పట్టణ ఎస్ఐ అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చిన్నారులకు శ్రీకృష్ణ వేషధారణ పోటీలు

శ్రీకృష్ణుని వేషధారణలో చిన్నారులు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ది గోదావరి కళా కౌముది ఫౌండేషన్, సంస్కార భారతి ఆధ్వర్యాన శ్రీకృష్ణ జయంతి సందర్భంగా బుధవారం చిన్నారులకు శ్రీకృష్ణ వేషధారణ పోటీలు జరిగాయి. స్థానిక శ్రీ ముసునూరి సుబ్బారావు రావమ్మ కల్యాణ మండపం (ఈశ్వర పుస్తక భాండాగారం) కాకినాడ నందు అనేకమంది బాలబాలికలు పోటీలలో పాల్గొని, శ్రీకష్ణ, గోపికల వేషధారణతో పాటు చక్కటి పద్యాలను ఆలపించారు. సంస్థ ప్రధాన కార్యదర్శి బాజిబోయిన వెంకటేష్ నాయుడు అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్య అతిథులుగా సాహితీ స్రవంతి అధ్యక్షుడు మార్ని జానకిరామ చౌదరి, ప్రముఖ జ్యోతిష పండితులు సరిపెల్ల శ్రీరామచంద్రమూర్తి, ఆత్మీయ అతిథులుగా తురగా సూర్యారావు, ఓలేటి మూర్తి, బావిశెట్టి దివాకర్, కంఠం రవికుమార్ పాల్గొన్నారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా సంస్కారభారతి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సాయిలక్ష్మి, గునుపూడి సావిత్రి, మార్ని జానకిరామ చౌదరి వ్యవహరించారు. బాజిబోయిన వెంకటేష్ నాయుడు మాట్లాడుతూ ఏటా క్రమం తప్పకుండా శ్రీకష్ణ వేషధారణ పోటీలు నిర్వహిస్తూ మన సంస్కృతీ సంప్రదాయాలను పాటిస్తున్నట్లు తెలిపారు.

చెక్క అప్పారావుకు పలువురి ఘన నివాళి

ప్రజాశక్తి - తాళ్లరేవు

ప్రజాసంఘాల భవన నిర్మాణ దాత చెక్క అప్పారావు మూడవ వర్ధంతి సందర్భంగా ప్రజాసంఘాల కార్యాలయంలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ ఈశ్వరరావు మాట్లాడారు. అప్పారావు నీలపల్లి గ్రామంలో కార్పెంటర్ వర్క్ చేస్తూ తన పిల్లలను ఉన్నత ఉద్యోగులుగా తయారు చేశారన్నారు. చదువు పట్ల తనకున్న మక్కువతో గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఏటా పుస్తకాలు, పెన్నులు ఇతర అవసరమైన వస్తువులను అందజేస్తూ ప్రోత్సహించే వారన్నారు. మరో ప్రక్క తన కుమారులు ప్రయోజకులు అయిన తర్వాత సమాజానికి ఉపయోగపడే పనులు చేయడంలోనూ, ప్రజా సంఘాలకు సహకరించడంలో ఆయన ప్రోత్సాహం మరువలేనిదని తెలిపారు. దీనిలో భాగంగా తాళ్ళరేవులో నిర్మితమైన ప్రజాసంఘాల భవన నిర్మాణానికి అప్పారావు కుటుంబ సభ్యులందరూ సహకారం అందించారని గుర్తు చేశారు. చెక్క అప్పారావు ఆశయ సాధన కోసం ప్రజాసంఘాల నాయకులు అందరూ కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వల్లు రాజుబాబు, దుప్పి అదృష్టదీపుడు, మందనక్క తణుకు రాజు, నేరేడుమిల్లి త్రిమూర్తులు, చొల్లంగి వెంకటలక్ష్మి, పలు ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

KAKINADA URBAN DEVELOPMENT AUTHORITY

'e'Procurement Notice No. KAUDA/ENG/2023-24/10 Dated 05-09-2023 (3rd Cal)
'e'Procurement Notice No. KAUDA/ENG/2023-24/11 Dated 05-09-2023 (1st Cal Short Tender)
'e'Procurement Notice No. KAUDA/ENG/2023-24/12 Dated 05-09-2023 (1st Cal)

Online Tenders are invited through e-procurement platform for the works pertaining to Beach Park, Kakinada with an estimated cost of Rs.54.45 Lakhs under KAUDA development funds. Further details can be seen at www.eprocurement.gov.in, phone number 80042 32122.

Sl. No.	'e'procurement notice number	Bid Document Downlode Start Date	Bid Document Sumbission Closing Date
1	KAUDA/ENG/2023-24/10 Dated 05-09-2023 (3rd Cal)	07-09-2023 10:00 AM	15-09-2023 04:30 PM
2	KAUDA/ENG/2023-24/11 Dated 05-09-2023 (1st Cal Short Tender)	07-09-2023 10:00 AM	15-09-2023 04:30 PM
3	KAUDA/ENG/2023-24/12 Dated 05-09-2023 (1st Cal)	07-09-2023 10:00 AM	22-09-2023 04:30 PM

Sd/- **VICE CHAIRMAN,** KAUDA, KAKINADA

దస్తావేజు పోయినది

నా క్లయింటు అయిన కాకినాడ జిల్లా, కాకినాడ, నాగమల్లితోట, మున్సిపల్ పార్కు దగ్గర, డో.నెం.67-11-50/2బి కాపురస్తులు **ముసిబోయిన (లేటు) మదనబాబు గారి భార్య ముసిబోయిన సుశీల** గారు నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికీ తెలియజేయునది ఏమనగా..,

నా క్లయింటు తాలూకా ఆస్థి అనగా ది.30-07-1975 సం॥రం తేదీన కారుమూరి కుమారి స్వామి గారి వల్ల క్రయము పొందిన **దస్తావేజు నెం. 1927/1975** (ఎస్.ఆర్.ఓ. పాలకొల్లు) ఆస్థి వివరం: పశ్చిమ గోదావరి జిల్లా, పోడూరు తాలూకు పాలకొల్లు సబ్ రిజిస్ట్రారులో చేరిన పాలకొల్లు మున్సిపాలిటీ ఏరియాలో గల 6వ వార్డులో జిరాయితీ మెరక ఆ.సర్వే నెం. 85-1, 85-2ర్లు తాలూకు టి.ఎస్.నెం. 400 పూరా య.2-66లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ టౌన్ ప్లానింగ్ దాఖలా నెం. 3వ ప్లాట్, సమీపములో గల డో.నెం. 12-4-28F, తాలూకు స్థలమునకు సంబంధించిన లింకు దస్తావేజును ది.25-08-2023వ తేదీన నా క్లయింటు తన ఇంటి నుండి సర్పవరం జంక్షను ఎన్.టి.ఆర్. బొమ్మ దగ్గరలో గల బ్యాంకుకు లోను నిమిత్తం వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినది. కావున ఈ దస్తావేజు ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

యనమల రామం
డి.వి.ఎస్. శ్రీలక్ష్మి
అడ్వకేట్స్, డో.నెం.4-35,
సుందర్ నగర్, సర్పవరం జంక్షన్, కాకినాడ రూరల్.
సెల్: 98484 42583, 62818 41178